WIKIPEDIA

# ద్రావిడ భాషలు

వికీపీడియా నుండి

> ఈ వ్యాసం లేదా వ్యాసభాగాన్ని విస్తరించవలసి ఉంది.
> వివరాలకు జాబితా లేదా ఈ వ్యాసపు చర్చా పేజీ చూడండి. విస్తరణ పూర్తయిన తర్వాత, ఈ నోటీసును తొలగించండి.



ద్రావిడ భాషల అభివృద్ధిని తెలిపే చిత్రం




ద్రావిడ భాషల విస్తృతి

ద్రావిడ భాషా కుటుంబానికి చెందిన భాషలే **ద్రావిడ భాషలు**. సాధారణంగా దక్షిణ భారతదేశము, శ్రీలంక, పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, తూర్పు, మధ్య భారత దేశము, ఆఫ్ఘానిస్తాన్, ఇరాన్లలోని కొన్ని ప్రాంతాలలో మాట్లాడే భాషలు దాదాపు 26 భాషలు ఈ వర్గానికి చెందుతాయి. ఇక్కడే కాకుండా యునైటెడ్ కింగ్‌డం, అమెరికా, కెనడా, మలేషియా, సింగపూర్ లలో కూడా ద్రావిడ భాషలు మాట్లాడే జనాభా చెప్పుకోదగిన సంఖ్యలో ఉన్నారు.

ప్రపంచ వ్యాప్తముగా 25 కోట్లమంది ప్రజలు ద్రావిడ భాషలను మాట్లాడుతారు. ఈ భాషలు మిగిలిన యే భాషా కుటుంబానికి కూడా సంబంధము లేకుండా ప్రత్యేకముగా ఉన్నాయి. కొంతమంది భాషావేత్తలు ద్రావిడ భాషలను ఈలమో-ద్రావిడ భాష కుటుంబము అనే మహా కుటుంబంలో ప్రస్తుత నైరృత (south-western) ఇరాన్ కు చెందిన ప్రాచీన ఈలమైట్ భాషతో పాటు చేర్చారు. కానీ ఈ మహాకుటుంబ ప్రతిపాదనను భాషావేత్తలలో అధిక సంఖ్యాకులు అంగీకరించలేదు.

## విషయ సూచిక

ద్రవిడము - ద్రావిడసిద్ధాంతము
ద్రవిడ భాషా కుటుంబాలు, జాబితా
  దక్షిణ
  మధ్య ద్రావిడ భాషలు
  మధ్య
  ఉత్తర

## ద్రవిడము - ద్రావిడసిద్ధాంతము

ద్రావిడులు ఆర్యులు; ద్రవిడభాషలు ఆర్య భాషలు. **ద్రవిడ** మునకు పూర్వరూపము **ద్రమిళ** మనీ, ఇదే ద్రవిడముగ సంస్కృతమున నిలచి, ప్రాకృతము భాషలలో **తిరమడ, తిరమిళ, తమిళ** మొదలయిన రూపములను పొందినది. **ద్రమిళ** మే పూర్వపదము; **ద్రవిడ** ముత్తరరూపము. **ధర్మ** మీ రెండిటికిని సంధి. అంటే **ద్రమిళ, ద్రవిడ, తిరమడ, తిరమిళ, తమిళ** అను శబ్దములు **ధర్మ** శబ్ద భవములు అని అంటారు.

**ధర్మ** అనే శబ్దమునకు **ద్రమ** అనేది కొన్ని ప్రాకృతములలో రూపాంతరము. అశోకుడు ధర్మ శాసనములనుంచి కొన్ని ఉదాహరణములు:

[సంకేతములు: షాబా. = షాబాజుగఢ; మంసే = మంసేహ్రో.రోమను అంకెలు శాసన సంఖ్యను, ఇంగ్లీషు అంకెలు పంక్తి సంఖ్యను తెలియజేస్తవి]

ద్రమం = ధర్మం. షాబా. IV-10 ; XIII -10; మంసే. IV-17; XII-6.

ద్రమో = ధర్మః షాబా. XII-6.

ద్రమ్మం = ధర్మం మంసే. XIII-11.

ద్రమస = ధర్మస్య.షాబా XII -9.

ద్రమే = ధర్మే. షాబా IV-9.

ద్రమ-కమత = ధర్మకర్మతా. షాబా XIII-13

ద్రమ-ఘోషే = ధర్మఘోషః.

ద్రమ-చరణో = ధర్మాచరణం.

ద్రమనుశస్తి = ధర్మానుశాస్తిః.

ద్రమనుశశన = ధర్మశాసనం. మంసే. IV-17;

ఇందు ల, ఇల, -ళ, -ఇళ అనే ప్రత్యయాలు మత్వర్థక ప్రత్యయాలు. ఉదా: ఊర్మిళ (ఊర్మి అనగ మోహము, నిద్ర+కలది) ; సురభిళ (సౌరభ్యముకలది). ప్రాకృతములో ఈ మత్వర్థక ప్రత్యయములు సర్వ సాధారణములు. అందుచేతనే ధర్మ+ఇల = ధర్మిల: ప్రాకృతము : ద్రమ + ఇళ = ద్రమిళ = ద్రమిళ.

ఇక్కడ ధర్మము అంటే బౌద్ధ ధర్మము. బౌద్ధ ధర్మము ఉత్తర హిందూస్థానమున కపిలవస్తు ప్రాంతమున ఆరంభమయి భరతఖండమతటా వ్రాపించినా, దక్షిణహిందూస్తానములోనే దాని ప్రాబల్యము ఎక్కువ అయినది. అందుచేతనే ధర్మమునకు నిలయమైన దేశమంటే వింధ్యకు దక్షిణముగా ఉన్నదేశమని ప్రసిద్ధి. అందుచేతనే తక్కిన ద్రావిడ జాతులతో బాటు మహారాష్ట్రులు, ఘూర్జరులు కూడా పంచద్రావిడులలో చేరినారు.రానురాను బౌద్ధ ధర్మము ఉత్తర హిందూస్థానములో క్షీణించింది. ఔత్తరాహుల దృష్టిలో దాక్షిణాత్యమే ధర్మ ప్రతిష్ఠిగన్న దేశమైనది. కాబట్టి వారు దాక్షిణాత్యుల నందరినీ **ధర్మిళులు** అని పిలువసాగినారు. ఆమాటే **ద్రమిళ, ద్రమీళ** అను ప్రాకృతమున రూపమును పొందినది. ఇట్లేర్పడిన **ద్రమిళ** శబ్దము రానురాను **ధర్మము** ప్రచారములో నుండిన దేశానికినూ, ధర్మమును అనుసరించే ప్రజలుకు అంవయింపజొచ్చింది. ఇది జరగడము క్రీ.శ. 5 లేదా 6 శతాబ్దముల కీవలనే కాని అంతకుముందు కాదు. వైదిక వాఙ్మయములో ద్రవిడ, ద్రమిళ, శబ్దములు లేనే లేవు. భాగవతము పురాణములో ద్రమిళ దేశముదహరింపబడింది. ఆపురాణము ఇటీవలదని కొందరి అభిప్రాయము.

## ద్రవిడ భాషా కుటుంబాలు, జాబితా

ద్రావిడ బాషాకుటుంబాన్ని మూడు వర్గాలుగా విడగొట్టారు.

భారత దేశ జాతీయ భాషలు **బొద్దు** అచ్చులో:



ద్రవిడ భాషల అభివృద్ధి క్రమం.

1. దక్షిణ ద్రావిడ భాషా కుటుంబం
2. దక్షిణ మధ్య ద్రావిడ భాషాకుటుంబం
3. మధ్య ద్రావిడ భాషా కుటుంబం
4. ఉత్తర ద్రావిడ భాషా కుటుంబం

## దక్షిణ

- **కన్నడం**
- **మళయాలం**
- **తమిళం**
- బడగ
- బళ్లారి
- ఇరుళ
- తొడ
- తుళు
- కణిక్కరణ్
- కొడవ భాష (కొడగు)
- కొరగ
- కోట
- కుఋంబ
- పళియన్

## మధ్య ద్రావిడ భాషలు

- **తెలుగు**
- అబుజ్‌మరియ
- గోండి
- కుఇ
- కువి
- కొండ
- కోయ
- మండ
- పెంగొ

## మధ్య

- గదబ
- కొలామి
- నాయికి
- ఒల్లరి
- పర్జి

## ఉత్తర

- బ్రహుయి (పాకిస్తాన్లో మాట్లాడే ఏకైక ద్రావిడ భాష. బలూచిస్తాన్ ప్రాంతములో మాట్లాడతారు)
- కూరుఖ్ లేదా కుడఖ్/కుడుఖ్
- మాల్తో

v · t · e (https://te.wikipedia.org/w/index.php?title=%E0%B0%AE%E0%B1%82%E0%B0%B8:%E0%B0%A6%E0%B1%8D%E0%B0%B0%E0%B0%B5%E0%B0%BF%E0

| ద్రావిడ భాషలు | |
|---|---|
| **దక్షిణ** | అల్లర్ · అర్వి† · బాడగ · బళ్లారి · ఇరుళ · కణిక్కారన్ · కన్నడ · కొడవ తక్క్ · కోట · కురుంబ · మలయాళం · పళియన్ · తమిళం · తొడ · తుళు |
| **దక్షిణ-మధ్య** | అబుజ్‌మరియా · గోండీ · కుయి · కువి · కొండ భాష · కోయ · మండా · పెంగో · సుగాలీ · తెలుగు |
| **మధ్య** | కొలామీ · నైకీ · పర్జీ · ఒల్లరి · గడబ |
| **ఉత్తర** | బ్రహుయి · కురుఖ్ · మాల్తో |
| | సూచిక: † అంతరించిన భాష (ప్రస్తుతం ఈ భాషను ఎవరూ మాట్లాడటం లేదు) |

"https://te.wikipedia.org/w/index.php?title=ద్రావిడ_భాషలు&oldid=2875773" నుండి వెలికితీశారు

**ఈ పేజీలో చివరి మార్పు 15 మార్చి 2020న 16:30కు జరిగింది.**

పాఠ్యం క్రియేటివ్ కామన్స్ అట్రిబ్యూషన్/షేర్-అలైక్ లైసెన్సు క్రింద లభ్యం; అదనపు షరతులు వర్తించవచ్చు. మరిన్ని వివరాలకు వాడుక నియమాలను చూడండి.